# నవభూమి హైదరాబాద్

09 అక్టోబర్,2024 బుధవారం | పేజీలు:9

www.epaper.navabhoomi.in


# చెరువులు నాలపై ఆక్రమణలు తొలగించండి: ఆకుల సతీష్

- చింతల్‌లో నాలాపై అక్రమనిర్మాణం బహుళ అంతస్థుల భవనాన్ని వెంటనే కూల్చి వేయాలి
- ఫాక్స్ సాగర్‌లో అనుమతులు భారీ షెడ్డును కూల్చి వేయాలి

  ఫాక్స్ నగర్‌ను రక్షించాలి
- రిటైర్డ్ ఏమి రామారావును తొలగించాలి
- కొంపల్లిలోని చెరువు శిఖరంలోని భారీ షెడ్లను వెంటనే కూల్చి వేయాలి,
- కొంపల్లి కమీషనర్ అక్రమ నిర్మాణదారుడికి నోటిసు ఇచ్చి, ఇరిగేషన్ - రెవెన్యూ అధికారులకు ఇచ్చారు
- ఫాక్స్ సాగర్ కబ్జాలపై హైడ్రా దృష్టి



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 7:( నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ సర్కిల్ నెంబర్ 25 లో ఫాక్స్ సాగర్ చెరువు ఎఫ్ టి ఎల్ /బఫర్ జోన్ లో ఇరిగేషన్ జిహెచ్ఎంసి అనుమతులు లేకుండా భారీ షెడ్ల నిర్మాణం జరుగుతున్న వైనంపై గతవారం తెలియజేసిన చర్యలు తీసుకోకపోవడంతో ఈరోజు ప్రత్యక్షంగా కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. చెరువు ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ లో అక్రమ నిర్మాణాలు,-భారీ షెడ్ అనుమతులు లేకుండా జరుగుతున్న చర్యలు తీసుకోకుండా సహకరించడంపై










నిలదీయడమే కాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని చెరువు కబ్జా గురికాకుండా కాపాడాలని కోరడం జరిగింది, అంతేకాకుండా కుత్బుల్లాపూర్ పరిధిలో చెరువులు కబ్జా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న రిటైర్ ఏఇ రామారావు చర్యలు తీసుకోకుండా వారికి సహకరిస్తున్నాడు. తక్షణమే అతని తొలగించాలని డిమాండ్ చేశారు .అదేవిధంగా చింతల్, శ్రీనివాస్ నగర్ కాలనీ కుత్బుల్లాపూర్ లో బిఆర్ఎస్ నాయకుడు ఎమ్మెల్యే అండతో అనుమతులు లేకుండా నాలా కబ్జా చేసుకుని దర్జాగా మూడంతస్తుల నిర్మాణంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, నాళాలు కబ్జా అనుమతులు లేని నిర్మాణానికి మున్సిపల్ ఇరిగేషన్ అధికారులు సహకరించడం పై కూడా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, చందు, శ్యామ్ కృష్ణ రెడ్డి, అరుణ్ రావు, తదితరులు పాల్గొన్నారుఫాక్ సాగర్ చెరువు ఎఫ్ టి ఎల్ కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో చెరువు శిఖంలోనే అనుమతులు లేకుండా భారీ షెడ్డు నిర్మాణం జరుగుతున్న కొంపల్లి మున్సిపల్ అధికారులు -ప్రజా ప్రతినిధుల సహకారంతో జరుగుతుంది, కొంపల్లి కమిషనర్ అక్రమ నిర్మాణదారుడు కి నోటీస్ ఇచ్చి ఇరిగేషన్ రెవెన్యూ అధికారులకు ఇచ్చారు., చర్యలు తీసుకోవడం లేదు.ఫాక్స్ సాగర్ లో అక్రమ నిర్మాణాలు చింతల్లో నాలా ఆక్రమించుకుని అనుమతులు లేని నిర్మాణంపై కుత్బుల్లాపూర్ డిసిసి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.


# సినీ నటులు రాజేంద్రప్రసాద్‌ను పరామర్శించిన మాజీ మంత్రి తలసాని




**కూకట్‌పల్లి, అక్టోబర్ 08, (నవభూమి ప్రతినిధి) :** సీనియర్ సినీ నటులు రాజేంద్ర ప్రసాద్ కూతురు గాయత్రి ఇటీవల మృతి చెందారు. ఈ నేపద్యంలో మంగళవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కూకట్ పల్లి లోని హిందూ విల్లాస్ లోని ఆయన నివాసానికి వెళ్ళి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన గాయత్రి చిత్ర పటం వద్ద పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. అనంతరం రాజేంద్రప్రసాద్ కుటుంబ సభ్యులను తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు.

## బతుకమ్మ ఉత్సవాల్లో

# వడ్డేపల్లి ఫ్యామిలీ

**కూకట్ పల్లి , అక్టోబర్ 08, (నవభూమి ప్రతినిధి) :** బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం వివేకానంద నగర్ లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సతీమణి వడ్డేపల్లి యామిని, కూతురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ ఉత్సవాలలో ఆటపాటలతో సందడి చేశారు.



# కలకత్తా కాళి.. సంబరాల బెంగాలీ

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నగరంలోని బెంగాలీ సేవా సమితి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మండపంలో కలకత్తా కాళీమాత ఆకృతిలో ప్రతిష్ఠించిన అమ్మవారు భక్తులను విశేషంగా

## ఘన స్వాగతం



**శంషాబాద్ నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 09:** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు చేవెళ్ల కంటెస్టెడ్ ఎమ్మెల్యే భీమ్ భరత్ ఘనంగా స్వాగతం పలికారు. విదేశీ పర్యటన ముగించుకొని రాష్ట్రానికి వచ్చిన సందర్భంగ శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో ఘన స్వాగతం పలుకుతూ శాలువా తో సత్కరించి పుష్ప గుచ్చం తో శుభాకాంక్షలు తెలిపారు. పామేన భీమ్ భరత్ తో పాటు , శంకర్ పల్లీ మండలం , షాబాద్ మండలం సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్లు , వర్కింగ్ ప్రెసిడెంట్ లు , చైర్మన్ లు భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని స్వాగతం పలికారు.

## పెద్ద షాపూర్ గ్రామానికి బార్కెడ్లును ఎర్పాట్లు చేసిన లిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం






**శంషాబాద్ ప్రతినిధి,నవభూమి , అక్టోబర్ 08.**: రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్దషాపూర్ మాజీ సర్పంచ్ చేక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ అభ్యర్ధన మేరకు లిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ రామరాజు వెహికల్ స్పీడ్ నియంత్రణకై నాలుగు బార్కెడ్లు పెద్దషాపూర్ గ్రామానికి అందజేశారు. ఈ సందర్భంగా చెక్కల చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రమాదాలు కాకుండా ఈ భారీ కేడ్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రామరాజు ను ఘనంగా సన్మానించి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ జితేందర్ రెడ్డి, కారోబార్ రాజిరెడ్డి, స్థానికులు సురేష్ నాయక్, శివ, పవన్,శ్రీకాంత్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ నీలా గోపాల్ రెడ్డికి ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ అక్రోబర్ 8 :( నవభూమి ప్రతినిధి)** మెయర్ నీలా గోపాల్ రెడ్డి నీ సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన నిజాంపేట్ గ్రామ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం అర్చకులు రాము పంతులు.ఈ సందర్భంగా ఈ నెల 10న గురువారం నాడు సద్దుల బతుకమ్మ,మరియు 12న శనివారం నాడు విజయదశమి నిర్వహించబడునని పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్,సీనియర్ నాయకులు బొర్రా చందు ముదిరాజ్,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పురాతన దేవాలయానికి దారి మూసివేత



**రాజేంద్రనగర్-నవభూమి:** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గపరిధిలోని శివరాం పల్లి వీకర్ సెక్షన్ కాలనీ లోని పురాతన శివాలయాన్ని దర్శించుకోవడానికి వీలు లేకుండా శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం అధికారులు దారికి అడ్డుగా గోడను నిర్మించారని కాలనీ వాసులు, ప్రజలు రాజేంద్ర నగర్ నియోజక వర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు విషయం తెలుసుకున్న కార్పొరేటర్ పార్టీ నాయకులు, కార్యకర్తల తో కలిసి శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం కి చేరుకొని అధికారులతో మాట్లాడి పురాతన శివాలయాన్ని దర్శించుకోవడానికి విలు లేకుండా అడ్డుగా గోడను నిర్మించి భక్తులకు ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే అడ్డుగా నిర్మించిన గోడ ను తొలగించి భక్తులు శివాలయానికి వెళ్లి విధంగా గేట్ ను ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ కోరడం జరిగింది. పార్టీ సీనియర్ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేసారు.సానుకూలంగా స్పందించిన కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం అధికారులు ప్రజలకు ఇబ్బందులూ తలెత్తకుండా గేట్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, బొక్క బల్ రెడ్డి, రాజేంద్ర అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ ,జోగి రవి, విజయ్, బాబు రావు, సత్యనారాయణ, పాండు యాదవ్, ఎన్ను శంకర్, శివ, రాజు, మరియు స్థానిక యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హర్యానాలో బిజెపి హవా

## విజయోత్సవ సంబరాల్లో పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కెవిఆర్, శ్రీరాములు అందెల





**మహేశ్వరం-నవభూమి ప్రతినిధి :**మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో హర్యానాలో జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ వరుసగా మూడోసారి విజయం సాధించడంతో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బిజెపి పార్లమెంట్వి కొండా విశ్వేశ్వర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి విజయోత్సవ సంబరాల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ హర్యానా ప్రజలు డబల్ ఇంజన్ సర్కార్ను కోరుకున్నారని డబుల్ ఇంజన్ సర్కార్ తో హర్యానా రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పోతర్ల సుదర్శన్ యాదవ్, బీజేవైఎం అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, మాఫీ జడ్పిటిసి సభ్యులు అల్లే పద్మమ్మ శంకర్, అలంపల్లి మల్లేష్, కాకి పరమేష్ సుజాత, రాజు నాయక్, భాస్కర్, నరేష్, జంగయ్య, ప్రకాష్, నగేష్, నాగరాజు, చింటూ, గణేష్, విజయ్, ఉమేష్, రాఘవేందర్, యాదయ్య, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు

# అత్యధిక డెసిబుల్ శబ్దాలతో ప్లే చేయడానికి ముందస్తు అనుమతి పొందాలి

## కూకట్‌పల్లి ఎసీపీ కాపుగంటి శ్రీనివాస్ రావు



**కూకట్‌పల్లి, అక్టోబర్ 08, (నవభూమి ప్రతినిధి) :** కూకట్పల్లి నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాల వారీగా నిర్దేశించిన డెసిబుల్స్‌లో శబ్దాలు చేస్తూ ప్లే చేయడానికి ముందస్తు అనుమతి పొందాలని కూకట్ పల్లి ఎసీపీ కాపుగంటి శ్రీనివాస్ రావు అన్నారు. మంగళవారం కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో డిజే షాపు యజమానులు, నిర్వహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబరాబాద్ పోలీస్ డిపార్ట్మెంట్ నిర్దేశించిన ప్రస్తుత మార్గదర్శకాలను అనుసరించాలని వారికి సూచించారు. ఈ సమావేశంలో దాదాపు 30 మంది వరకు డిజె షాపు నిర్వాహకులు, యజమానులు, సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి సిఐ ముత్తు, బాచుపల్లి సీఐ ఉపేందర్ రావు, అలాపూర్ సిఐ వెంకట్ రెడ్డి, కేపీహెచ్ బీ సిఐ వెంకటేశ్వరరావు లు తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ హోటల్‌లో ఓ కుటుంబం ఆత్మహత్యాయత్నం



**శంషాబాద్ నవభూమి ప్రతినిధి అక్టోబర్ 08 :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మధుర నగర్ కు చెందిన కుటుంబం ఆత్మహత్య యత్నం చేసింది. సికింద్రాబాద్‌లోని తాజ్ 3 స్టార్ హోటల్‌లో కుటుంబం ఆత్మహత్యాయత్నం చేసింది. ఆ ముగ్గురు అపస్మారకస్థితిలోకి వెళ్లడాన్ని హోటల్ సిబ్బంది మంగళవారం ఉదయం గుర్తించింది. దీంతో అప్రమత్తమైన సిబ్బంది.. పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఆ ముగ్గురిని ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారు సికింద్రాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై మహంకాళి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. వీరి ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. హోటల్ గదిలో క్లూస్ టీమ్ ఆధారాలను సేకరించింది. శంషాబాద్ మధుర నగర్‌కు చెందిన తోట బవన్న తన భార్య పద్మావతి, కుమారుడు సుజన్‌తో కలిసి తాజ్ త్రీస్టార్ హోటల్‌లో సోమవారం రాత్రి దిగినట్లు పోలీసులు నిర్ధారించారు. కూల్ డ్రింక్‌లో విషం కలిపి సేవించినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి



**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 7: (నవభూమి ప్రతినిధి)** చింత డివిజన్ లోని భగత్ సింగ్ నగర్ పరిధిలో దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ సతీష్ సదానంద గౌడ్ మాజీ కౌన్సిలర్ లక్ష్మారెడ్డి . తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ కాలనీలో ఘనంగా దేవి శరన్న వరాత్రి ఉత్సవాలు





**కూకట్‌పల్లి, అక్టోబర్ 08, (నవభూమి ప్రతినిధి) :** దేవి శరన్న వరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కూకట్ పల్లి, ఎల్లమ్మబండ దత్తాత్రేయ కాలనిలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం సాయిబాబా దేవాలయంలో ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ప్రత్యేక పూజలు అందుకున్నారు. స్థానిక భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. 11 సంవత్సరాలుగా దేవాలయ కమిటీ నిర్వాహకులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పలువురు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో భార్యను హతమార్చిన కిరాతకుడు



**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 09:** రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని హైదర్ షాకోట్ లో దారుణం చోటుచేసుకుంది. హైదర్ షాకోట్ లో శ్రీనివాస్ దంపతులు నివాసం ఉండేవారు. గత కొన్ని రోజులుగా శ్రీనివాస్ తన భార్యను టార్చర్ చేసి హింసించగా శ్రీనివాస్ భార్య తన కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా శ్రీనివాస్ లోఏ మాత్రం మార్పు లేకపోయింది. మంగళవారం నాడు ఒక్కసారిగా నిద్రిస్తున్న తన భార్య తల పైన కొట్టి చంపివేసి పిల్లలను తీసుకొని పోలీస్ స్టేషనుకు వెళ్లి జరిగిన విషయాన్ని పోలీసులకు తెలియజేశాడు. తన భార్యను కొట్టి చంపినట్లు శ్రీనివాస్ పోలీసులకు తెలియజేయగా వెంటనే కాప్స్ సంఘటన స్థలానికి చేరుకుని క్లూస్ టీమ్ ని రంగం లోకి దింపారు. మృతదేహాన్ని ఉస్మానియా హాస్పిటల్ కు తరలించారు. కాగా మృతురాలి బంధువులు పోలీసుల నిర్లక్ష్యం వల్లనే తమ కూతురు చనిపోయిందని బోరున విలపించారు పోలీసులు శ్రీనివాస్ పై ఫిర్యాదు చేసినప్పుడు అతనిపై చర్య తీసుకుని నట్లయితే ఈ విధంగా జరిగేది కాదనితెలిపారు.

## పట్నం మహేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన షేరి సతీష్ రెడ్డి



**కూకట్ పల్లి, అక్టోబర్ 08, (నవభూమి ప్రతినిధి) :** మండలి చీఫ్ విప్ బాధ్యతలు స్వీకరించనున్న ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయము 11 గంటలకు కౌన్సిల్ హాల్ నందు 9 వ తేదీ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మండలి చీఫ్ విప్ గా బాధ్యతలు స్వీకరించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జేవీర్ రెడ్డి జన్మదిన వేడుకలు

### పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నాయకులు రాకేష్ చరణ్, పృథ్వీరాజ్



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 8 (నవభూమి ప్రతినిధి):** నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జేవీర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను యూత్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి వెంకటేష్, రాకేష్ చరణ్, పృథ్వీరాజ్ ల ఆధ్వర్యంలో మంగళవారం ఇబ్రహీంపట్నం నుండి యువకులు భారీ సంఖ్యలో తరలివెళ్లి జైవీర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. జన్మదినం సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలీ షేర్, అభిలాష్, తరుణ్ రాజ్, శ్రీకాంత్, నాని, సుశాంత్, జమీర్, సోహెల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గ దేవి శరన్నవరాత్రుల వేడుకలు

### ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమంలో -నగేష్







**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :** విజయదశమిని పండుగను పురస్కరించుకొని అంగరంగ వైభవంగా జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రోజు ముషీరాబాద్ డివిజన్ రాం నగర్ శివ శక్తి అసోసియేషన్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నగేష్ ముదిరాజ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి ఆ అమ్మవారి దివ్య ఆశీస్సులను పొందడం జరిగింది ఈ సందర్భంగా నగేష్ ముదిరాజ్ మాట్లాడుతూతెలంగాణ ప్రజలు,ఆడబిడ్డల అందరికీ ఆ విజయ దుర్గ దేవి ఆశీస్సులు ఉండాలని ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖ సంతోషాలను వెలిగించాలని కోరుకుంటూ,దేవి శరన్నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## డ్రైనేజీ వ్యర్థాల కుప్ప తొలగించండి



**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :** చింతలకుంట చెక్పోస్ట్ – మన్సూరాబాద్లోని సరస్వతినగర్ లో ఇటీవలే డ్రైనేజీ మ్యాన్ హోల్స్ పొంగాయి మురుగు సీసీ రోడ్డుపై పారడంతో స్థానికులు ఎచ్ ఎండబ్ల్యూ ఎస్ ఎస్ బి కి తీసుకెళ్లారు స్పందించిన సిబ్బంది మ్యాన్ హోల్స్ శుభ్రం చేశారు అందులోని వ్యర్థాలు తీసి కుప్పగా పోశారు ఆ కుప్పను తిరిగి తొలగించకపోవడంతో దుర్వాసన వస్తుందని, కుప్పను తరలించాలని పాదచారులు,స్థానికులు కోరుతున్నారు

# కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో)** :తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ పండుగను ఆచార సంప్రదాయంగా జరుపుకుంటూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో డిఆర్ డిఎ, సిపిఓ, డిపిఓ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తా, జిల్లారెవెన్యూ అధికారి హరిప్రియ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ... బతుకమ్మలను చాలా బాగా చేసారని, పండుగలను అందరు కలిసి ఆనందోత్సహాలతో జరుపుకోవాలని అన్నారు. కలెక్టరేట్లోని మహిళ అధికారులు, సిబ్బందితో కలిసి జెసి, డిఆర్ఓ ఆనందోత్సహాలతో బతుకమ్మ ఆటలు ఆడారు. బతుకమ్మలను అందంగా పేర్చి తెచ్చిన డిఆర్ డిఎ, సిపిఓ, డిపిఓ శాఖల వారికి పెద్ద బాలశిక్ష పుస్తకాలను జెసి బహుకరించారు. మహిళలందరు బతుకమ్మ పాటలు పాడుతూ ఎంతో సంతోషంగా బతుకమ్మ ఆడారు.



















# శివగంగ రాజరాజేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చేవెళ్ల ఎంపీ కెవిఆర్, శ్రీరాములు అందెల

### బిజెపి సభ్యత్వ నమోదు ద్వారా పార్టీ మరింత బలపడుతుంది - చేవెళ్ల ఎంపీ కెవిఆర్









**మహేశ్వరం నవభూమి ప్రతినిధి :** మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని శివగంగ రాజరాజేశ్వరి ఆలయంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు బిజెపి పార్లమెంట్ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారు మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ బిజెపి సభ్యత్వ నమోదును చేయించారు ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి రెడ్డి మాట్లాడుతూ బిజెపి సభ్యత్వ నమోదు ద్వారా పార్టీ గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు మరింత బలంగా అవుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతర్ల సుదర్శన్ యాదవ్, బీజేవైఎం అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు అల్లే పద్మమ్మ శంకర్, అల్లంపల్లి మల్లేష్ కాకి పరమేష్, రాజు నాయక్, భాస్కర్, నరేష్, జంగయ్య, ప్రకాష్, నగేష్, నాగరాజ్, చింటూ, గణేష్, విజయ్, ఉమేష్, రాఘవేందర్, యాదయ్య, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు








**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు, ప్రణాళికలు రానున్న సంవత్సరం లో నిర్వహించడానికి గాను అన్ని రకములైన పనులను పూర్తిచేయాలనే లక్ష్యంతో మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు, మండల పంచాయితీ అధికారులకు, పంచాయితీ కార్యదర్శులకు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది కి ఒక్క రోజు అవగాహణ సదస్సు ను మంగళవారం నాడు ప్రజావాణి సమావేశ హాలు, ఐ డి ఓ సి నందు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమామ ను అడిషనల్ కలెక్టర్ (ఎల్.బి.) పాల్గొని దిశా నిర్దేశము, ఆదేశములు జారిచేశారు. లేబర్ మొబిలైజేషన్, హార్టికల్చర్ నందు రైతులను గుర్తించాలి, నర్సరీ లాలో మొక్కల పెంపుదల కోసం తగు జాగ్రతలు తీసుకోవాలని, నీటి నిలువల సౌకర్యాలు పెంచడం, ఉపాధి హామీ పథకం లో గుర్తించిన 266 పనులు, ఎన్ ఆర్ ఎం, అగ్రి - అల్లిడ్, షెల్ఫ్ ఆఫ్ వర్క్, వ్యక్తి గత పనులు, గుర్తించాలని, గ్రామ సభ ప్రణాళిక 30 నవంబర్ 2024 నాటికి, మండల స్థాయి లో 25 డిసెంబర్ నాటికి, జిల్లా స్థాయి లో 21 జనవరి 2025 నాటికి పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ ( ఎల్.బి.) సూచించారు. ఈ కార్యక్రమం లో డి. ఆర్. డి. ఓ., డిప్యూటీ సి. ఇ. ఓ., డి.పి.ఓ., సిబ్బందికి అవగాహన కల్పించారు.

# ఎస్సీ వర్గీకరణ అమలుకై ఏకవ్యక్తి న్యాయ కమిషన్









**హైదర్‌బాద్, అక్టోబర్, 8, నవభూమి ప్రతినిధి:**కమిషన్ నియామకంలో అడ్వకేట్ జెనరల్ సూచనలు పరిగణనలోకి తీసుకోవాలి-హాజరైన మంత్రులు దామోదర్ రాజనరసింహా,దుద్దిళ్ల శ్రీధర్ బాబు,సీతక్క, పొన్నం ప్రభాకర్ లతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,అడ్వకేట్ జెనరల్ సుదర్శన్ రెడ్డి,బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ తదితరులుఎస్సీ వర్గీకరణ అమలుకై ఏకావ్యక్తి కమిషన్ ఏర్పాటు చెయ్యాలని మంత్రివర్గ ఉపసంఘం రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.కమిషన్ నియామకంలో అడ్వకేట్ జెనరల్ సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని ఉపసంఘము తీర్మానించింది.అంతే గాకుండా ఏకవ్యక్తి కమిషన్ చట్టపరంగా పటిష్టంగా ఉండడంతో పాటు కమిషన్ సిఫారసులను అమలులోకి తీసుకొస్తే న్యాయపరమైన చిక్కులు ఎదురుకాకుండా ఉండేలా నియామకం జరిగేలా చూడాలని ఉపసంఘము ఏకాభిప్రాయం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు తీర్పు మేరకు తెలంగాణా రాష్ట్రంలో ఎస్సీ



వర్గీకరణ అమలుకై రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన మంత్రులు పొన్నం ప్రభాకర్,దామోదర్ రాజనరసింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు,లోకసభ సభ్యులు మల్లు రవి ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించిన విషయం విదితమే.

ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ తెలంగాణా సచివాలయంలో నాలుగోసారీ మంత్రివర్గ ఉప సంఘం సమావేశం అయ్యింది.

మంత్రులు దామోదర్ రాజనరసింహా, దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ ,సితక్క లతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతాకుమారి ,అడ్వకేట్ జెనరల్ సుదర్శన్ రెడ్డి,బి.సి కమిషన్ చైర్మన్ నిరంజన్,లా సెక్రటరీ తిరుపతి తదితరులు

ఈ సమావేశానికి హాజరయ్యారు.

రాష్ట్ర ప్రభుత్వ యస్.సి అభివృద్ధి శాఖా ప్రత్యేక కార్యదర్శి శ్రీధర్, ఐ.ఏ.యస్ అధికారులు బుర్రా వెంకటేశం,లోకేష్ కుమార్,దానకిశోర్,టి.కే.శ్రీదేవి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ

ఎస్సి వర్గీకరణ విషయంలో ఇప్పటికే అధికారుల బృందం తమిళనాడు,పంజాబ్ రాష్ట్రాలలో పర్యటించి అధ్యయనం చేసిందన్నారు.

2011 జనాభా లెక్కల ప్రాతిపదికన ఉపకులాల వర్గీకరణ ఉంటుందని అందుకు సంబంధించిన పూర్తి సమాచారం ఉద్యగ నియామకలతో సహా నివేదికను రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

ఎస్సీ వర్గీకరణ పై ప్రజాభిప్రాయ సేకరణకు గాను మంత్రివర్గ ఉప సంఘం జిల్లాల వారీగా పర్యటించ నున్నట్లు ఆయన వెల్లడించారు.

మంత్రి సితక్క మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అధ్యయనాన్ని టైంబౌండ్ ప్రోగ్రాం పెట్టుకుని పూర్తి చెయ్యాలన్నారు.

అదే విదంగా

యుద్ధప్రాతిపదికన బిసిల సాంఘిక ఆర్దిక గణన చేపట్టాలని సూచించారు.

అందుకు అవసరమైన ఏర్పాట్లు చెయ్యలన్నారు.

# తెలంగాణలో కుల గణన విధివిధానాలపై కసరత్తు





హైదరాబాద్, అక్టోబర్ 8, నవభూమి ప్రతినిధి.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కుల గణన చేయడానికి వేగంగా అడుగులు ముందుకు పడుతున్నాయి.కుల గణన పై షెడ్యూల్ ఖరారు చేయడానికి రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో సెక్రటేరియట్ లోని వారి ఛాంబర్ లో కీలక సమావేశం జరిగింది. సమావేశంలో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తో పాటు ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి,బీసీ కమిషన్ సభ్యులు , సభ్యులు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ప్రభుత్వం బీసీల్లో రిజర్వేషన్స్ ఖరారు చేయడానికి బీసీ కమిషన్ ను ఏర్పాటు చేసింది. ఇప్పటికే కుల గణన కోసం అసెంబ్లీలో ,క్యాబినెట్ లో కూడా తీర్మానం చేసింది. అయితే కుల గణన ఎలా చేయాలి అనే దానిపై అధికారులతో చర్చించారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో చేసిన కుల గణన పై అధ్యయనం చేశారు. కర్ణాటక , బీహార్, ఆంధ్రప్రదేశ్ లో చేసిన కుల గణన పై సమావేశంలో చర్చించారు. కర్ణాటక లో బీసీ కమిషన్ చేసిన సర్వే , బీహార్ లో జీఏడి ద్వారా చేసిన సర్వే , ఆంధ్రప్రదేశ్ లో పంచాయతీ రాజ్ ద్వారా సర్వే చేసిన అంశాల పై చర్చించారు. అక్కడ డోర్ టూ డోర్ పూర్తి స్థాయి సర్వే నిర్వహించారు. ఇందులో మూడు రాష్ట్రాల్లో చేసిన బెస్ట్ పాలసీ నీ తీసుకొని ఇక్కడ అమలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

మరోవైపు ఎస్సి వర్గీకరణ కు సుప్రీంకోర్టు సానుకూలంగా తీర్పు ఇవ్వడం ప్రభుత్వం వర్గీకరణ మీద సబ్ కమిటీ సమావేశాలు కొనసాగుతుండటంతో కుల గణన సర్వే నివేదిక ఎస్సి వర్గీకరణ కు కూడా అవసరం ఉంటుంది కాబట్టి పూర్తి స్థాయి కులాల గణన చేసి వారికి అవసరమైన డేటా తీసుకునేలా చేసే అంశం పై చర్చించారు. రిపోర్ట్ పారదర్శకంగా ఉండడానికి ఇరు శాఖలకు సంబంధం లేకుండా కుల గణన జీఏడీ లేదా పంచాయతీ రాజ్ , రెవెన్యూ లో దేని ద్వారా చెపించాలనే దానిపై రెండు రోజుల్లో సీనియర్ మంత్రులతో ప్రభుత్వం కీలక సమావేశం ఏర్పాటు చేయనుందని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కుల గణన కు సీనియర్ ఐఏఎస్ అధికారి నేతృత్వంలో మానిటరింగ్ చేసేలా చూడాలని సూచించారు. కుల గణన ప్రారంభమై నెల రోజుల్లో పూర్తి చేయాలని సమావేశం లో నిర్ణయం తీసుకున్నారు.సమావేశంలో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ,కమిషన్ సభ్యులు , బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం,పంచాయతీ రాజ్ సెక్రటరీ లోకేష్ కుమార్ , కమిషనర్ అనితా రామచంద్రన్ ,బీసీ కమిషనర్ బాల మాయాదేవి , లా సెక్రటరీ రాజశేఖర్ ఇతర ముఖ్య అధికారులు..

# మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు

- ♦ కసరత్తులు ముమ్మరం చేసిన ప్రభుత్వం
- ♦ మంత్రుల ఆధ్వర్యంలో కీలక చర్చలు
- ♦ డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశాలు



**హైదరాబాద్ నవభూమి బ్యూరో :**మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశలో తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు ఇప్పించి వారి ద్వారా బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు రాష్ట్ర వ్యాప్తంగా బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ వస్తున్న నేపథ్యంలో మహిళా సంఘాలకు ఉపాధి కల్పిస్తూ వారి ద్వారా కొనుగోలు చేసిన బస్సులను హైర్ చేసుకోవాలని ఆర్డీసీ నిర్ణయించింది ప్రయోగాత్మకంగా రెండు జిల్లాల్లో మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించాలని నిర్ణయించింది మంగళవారం నాడు సచివాలయంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల



మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆద్వర్యంలో రవాణా శాఖ, పీఆర్ ఆర్డీ ఉన్నాధికారుల సమావేశం జరిగింది మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సుల కేటాయింపు విధి విధానాలపై చర్చలు జరిపారు రవాణా శాఖ స్పెషల్ సెక్రటరి వికాస్ రాజ్, కమీషనర్ ఇలంబర్తీ, పీఆర్ ఆర్ డీ సెక్రటరి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, టీజీ ఆర్టీసీ ఉన్నతాధికారులు చర్చలు జరిపారు మొదటి విడతలో ప్రయోగాత్మకంగా రెండు జిల్లాల్లో మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించాలని నిర్ణయించారు సీఎం సొంత జిల్లా మహబూబ్ నగర్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత జిల్లా కరీం నగర్ లను ఎంపిక చేసారు మొదటి విడతలో 100 నుంచి 150 బస్సులను మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేయాలని నిర్ణయించారు మహిళా సంఘాలు కొనుగోలు చేసే ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ బాద్యతల కోసం ప్రత్యేక వ్యవస్థ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు ఆర్టీసీ బస్సుల కొనుగోలుకు అయ్యే ఖర్చు, వచ్చే ఆదాయం, నిర్వహణ ఖర్చు తదితర అంశాలన్నింటితో కూడిన సమగ్ర నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించిన తర్వాత ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది

# రామాలయం దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు

**కూకట్‌పల్లి, అక్టోబర్ 08, (నవభూమి ప్రతినిధి) :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కూకట్ పల్లి రామాలయం నందు ఏర్పాటు చేసిన దుర్గామాత కి వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవరం రంగారావు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ విద్యుత్ సౌదాలో ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

## సీఎండీ ట్రాన్స్కో, టీజీజెన్కో, ప్రిన్సిపల్ సెక్రెటరీ రోనాల్డ్ రాస్




**హైదరాబాద్, అక్టోబర్ 8, నవభూమి ప్రతినిధి:** మంగళవారం నాడు హైదరాబాద్,లో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యుత్ సౌదా లో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి సిఎండి ట్రాన్స్కో టి జి జెన్కో ప్రిన్సిపల్ సెక్రటరీ డి రోనాల్డ్ రోస్ వారి సతీమణి విశాలాక్షి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి రోనాల్డ్ రాస్ మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వం బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల బతుకమ్మగా దేశ విదేశాలలో కూడా వ్యాప్తి చెందింది అని ఆయన అన్నారు. తెలంగాణ ఆడపడుచులకు తెలంగాణ బతుకమ్మ ఒక వరం ఇలాంటి సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ ప్రతి ఒక్కరూ ఈ యొక్క పండుగను గొప్పగా జరుపుకోవాలని ప్రతి ఆడపడుచు నిండు మనసుతో ఈ యొక్క బతుకమ్మ పండుగను ఆచరించాలని రానున్న తరాల కూడా వీటిని అందించేటువంటి విధంగా చరిత్రలో నిలిచిపోయే విధంగా బతుకమ్మను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా ఉత్సవాలను కూడా నిర్వహిస్తున్నారు.ఉద్యోగులందరికీ బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు టీ ఈ డబ్లు డబ్లు ఏ అధ్యక్షురాలు వసంత జనరల్ సెక్రెటరీ ప్రణీత, హృదయ, విజయలక్ష్మి మాధవి, ఆరోగ్య రాణి, అనురాధ డైరెక్టర్, ప్రవీణ్, మదాని, అపర్ణ సౌజన్య, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కార్పొరేటర్ రోజా దేవి రంగారావు



**కూకట్ పల్లి, అక్టోబర్ 08, ( నవభూమి ప్రతినిధి) :** శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీ లో శ్రీ దుర్గాదేవి అమ్మవారి మండపంలో నిర్వహించిన పూజ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగరావు లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగరావు, సంజీవ రెడ్డి, నాయి నేనీ చంద్రకాంత్ రావు, హరినాథ్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రమోహన్ సాగర్, అల్లం మహేష్, జితేందర్ చారీ, కుమార్ నాయక్, వరప్రసాద్, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.19 కోట్ల బకాయిలను చెల్లించాలి

- పిన్సిపాల్ ఆఫీసు ముందు సామూహిక భోజనంతో నిరసన
- జేఎన్టీయూ హెచ్‌లో కొనసాగుతున్న మూడో రోజు రిలే నిరసన దీక్షలు
- గతంలో వేసిన కమిటీలు సమస్య పరిష్కారం చేయలేదు
- పెరిగిన జీతాలను అమలు చేయాలన్న డిమాండ్
- నెరవేరే వరకు కాంట్రాక్టు అధ్యాపకుల నిరసన దీక్షలు కొనసాగుతాయి




**కూకట్‌పల్లి, అక్టోబర్ 08, (నవభూమి ప్రతినిధి) :** పెండింగ్ లో ఉన్న సుమారు రూ.19 కోట్ల బకాయిలను వెంఠనే చెల్లించాలని జేఎన్టీయూ హెచ్ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం డిమాండ్ చేశారు. జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, హైదరాబాద్ లోని కాంట్రాక్ట్ అధ్యాపకులు తమ పెరిగిన జీతాలను అమలు చేయాలన్న డిమాండ్ తో మూడవ రోజు మంగళవారం రిలే నిరసన దీక్షను చేపట్టారు. ఈ నిరసనలో భాగంగా కాంట్రాక్టు అధ్యాపకులు ప్రిన్సిపాల్ ఆఫీసు ముందు సామూహిక భోజనం చేసి తమ నిరసన నీ తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జీవో నంబర్ 11 సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయి కమిటీ నియమించి నందుకు ఇన్చార్జ్ వైస్ ఛాన్సలర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. గతం లో వేసిన కమిటీలు సమస్య పరిష్కారం చేయలేదని, సమస్య పరిష్కారం అయ్యేవరకు ఈ నిరసనలు కొనసాగుతాయని తెలిపారు. తెలంగాణ పెద్ద పండుగ అయిన దసరా లోపు జీవో లను పూర్తి స్థాయిలో అమలు పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్ ఖన్నా, నరేందర్ రెడ్డి, కరుణాకర్, రాజేష్, శ్రవణ్, పావని, మానస, సంపత్, శరత్, రంజిత్, బాలరాజు, దేవేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కైత్లాపూర్ లో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

### ప్రత్యేక పూజలు పాల్గొన్న బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు లు





**కూకట్ పల్లి, అక్టోబర్ 08, (నవభూమి ప్రతినిధి) :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కూకట్ పల్లి అగ్రి కల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రకాష్ ఆధ్వర్యంలో కైత్లాపూర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు తూము వేణు, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో కుల గణన విధివిధానాలపై కసరత్తు

### నెల రోజుల్లోపు కులగణన పూర్తి చేసేయోచన
### 2-3 రోజుల్లో ప్రభుత్వం కీలక భేటీ

**హైదర్‌బాద్, అక్టోబర్ 8, నవభూమి ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కుల గణన చేయడానికి వేగంగా అడుగులు ముందుకు పడుతున్నాయి.కుల గణన పై షెడ్యూల్ ఖరారు చేయడానికి రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో సెక్రటేరియట్ లోని వారి ఛాంబర్ లో కీలక సమావేశం జరిగింది. సమావేశంలో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తో పాటు ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి,బీసీ కమిషన్ సభ్యులు , సభ్యులు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ప్రభుత్వం బీసీల్లో రిజర్వేషన్స్ ఖరారు చేయడానికి బీసీ కమిషన్ ను ఏర్పాటు చేసింది. ఇప్పటికే కుల గణన కోసం అసెంబ్లీలో ,క్యాబినెట్ లో కూడా తీర్మానం చేసింది. అయితే కుల గణన ఎలా చేయాలి అనే దానిపై అధికారులతో చర్చించారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో చేసిన కుల గణన పై అధ్యయనం చేశారు. కర్ణాటక , బీహార్, ఆంధ్రప్రదేశ్ లో చేసిన కుల గణన పై సమావేశంలో చర్చించారు. కర్ణాటక లో బీసీ కమిషన్ చేసిన సర్వే , బీహార్ లో జీఏడి ద్వారా చేసిన సర్వే , ఆంధ్రప్రదేశ్ లో పంచాయతీ రాజ్ ద్వారా సర్వే చేసిన అంశాల పై చర్చించారు. అక్కడ డోర్ టూ డోర్ పూర్తి స్థాయి సర్వే నిర్వహించారు. ఇందులో మూడు రాష్ట్రాల్లో చేసిన బెస్ట్ పాలసీ నీ తీసుకొని ఇక్కడ అమలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

మరోవైపు ఎస్సి వర్గీకరణ కు సుప్రింకోర్టు సానుకూలంగా తీర్పు ఇవ్వడం ప్రభుత్వం వర్గీకరణ మీద సబ్ కమిటీ సమావేశాలు కొనసాగుతుండటంతో కుల గణన సర్వే నివేదిక ఎస్సి వర్గీకరణ కు కూడా అవసరం ఉంటుంది కాబట్టి పూర్తి స్థాయి కులాల గణన చేసి వారికి అవసరమైన డేటా తీసుకునేలా చేసే అంశం పై చర్చించారు. రిపోర్ట్ పారదర్శకంగా ఉండడానికి ఇరు శాఖలకు సంబంధం లేకుండా కుల గణన జీఏడీ లేదా పంచాయతీ రాజ్ , రెవెన్యూ లో దేని ద్వారా చెపించాలనే దానిపై రెండు రోజుల్లో సీనియర్ మంత్రులతో ప్రభుత్వం కీలక సమావేశం ఏర్పాటు చేయనుందని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కుల గణన కు సీనియర్ ఐఏఎస్ అధికారి నేతృత్వంలో మానిటరింగ్ చేసేలా చూడాలని సూచించారు. కుల గణన ప్రారంభమై నెల రోజుల్లో పూర్తి చేయాలని సమావేశం లో నిర్ణయం తీసుకున్నారు.

సమావేశంలో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ,కమిషన్ సభ్యులు , బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం,పంచాయతీ రాజ్ సెక్రటరీ లోకేష్ కుమార్ , కమిషనర్ అనితా రామచంద్రన్ ,బీసీ కమిషనర్ బాల మాయాదేవి , లా సెక్రటరీ రాజశేఖర్ ఇతర ముఖ్య అధికారులు..

## విన్మార్గ్ కంపనీ ఆధ్వర్యంలో



వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :విన్మార్గ్ కంపనీ నుండి గోవా టూర్ భాగంగా గోవా లో హట్టహాసంగా బతుకమ్మ ఉత్సవాలను కంపనీ ఎండీ మహేష్ దేగల,వరహలారెడ్డి సమక్షంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో కంపిణీ మహిళలు తంగెళ్ళపల్లి కవిత,తన్నీరు దివ్య, పుష్ప, తదితరులు పాల్గొనడం జరిగింది

## సారా తరలింపు.. నలుగురిపై కేసు

**తాండూరు-నవభూమి:** ప్రభుత్వం నిషేధించిన సారాను తరలిస్తూ పట్టుబడిన నలుగురిపై ఆబ్కారీ పోలీసులు కేసును నమోదు చేశారు. ఓ ద్విచక్ర వాహనాన్ని జప్తు చేశారు.

తాండూరు ఆబ్కారీ సీఐ బాల గంగాధర్ తెలిపిన ప్రకారం వివరాలు..పెద్దేముల్ మండలం నీలిగడ్డ తండాకు చెందిన కెతావత్ రాజేష్, కెతావత్ సురేష్ సోమవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై యాలాల మండలం కోకట్ తండా వైపు వెళుతున్నారు. రూట్ వాచ్‌లో ఉన్న ఆబ్కారీ పోలీసులు ద్విచక్ర వాహనాన్ని ఆపి అనుమానంతో తనిఖీ చేశారు. వారి వద్ద 3 లీటర్ల నాటు సారా లభించింది.

దీంతో ద్విచక్ర వాహనాన్ని జప్తు చేసి వారిపై కేసు నమోచేశారు. మరో ఘటనలో బషీరాబాద్ మండలం బహదూర్‌పూర్ తండాకు చెందిన లక్ష్మీ భాయి, ముడావత్ రాంసింగ్ 4 లీటర్ల సారాతో పట్టుబడ్డారు. సారా తయారీకి వినియోగించే 50 లీటర్ల బెల్లం పాకాన్ని పారబోశారు. వీరిపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ తెలిపారు.

# రూ.10వేలు ఇస్తే.. డిగ్రీ చదివినట్టే!

**హైదరాబాద్-నవభూమి:** నకిలీ విద్యార్హత పత్రాలను తయారుచేస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్టు టాస్క్‌ఫోర్స్ అదనపు డీసీపీ శ్రీనివాసరావు తెలిపారు.మల్కాజగిరి నివాసి మహ్మద్ మహఫూజ్ ఇక్బాల్(41) అంబర్‌పేట్‌లో జిరాక్స్ సెంటర్ నడుపుతున్నాడు. అదే ప్రాంతానికి చెందిన షేక్ ఇలియాస్ (34) ప్రైవేటు ఉద్యోగి. ఇక్బాల్ తాను కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్నట్టు ఇలియాస్‌ను నమ్మించి.. అదనపు ఆదాయం కోసం అడ్డదారి ఎంచుకున్నారు.

పదోతరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ ఒరిజనల్ ధ్రువపత్రాలను సేకరించేవారు. ఫొటోషాప్ ద్వారా వాటిపై మార్కులు, పేర్లు మార్చి నకిలీ విద్యార్హత పత్రాలుగా మార్చేవారు. చదువు మధ్యలో ఆపేసిన యువకులు, ప్రైవేటు ఉద్యోగానికి ప్రయత్నిస్తున్న వారికి నకిలీపత్రాలు విక్రయించటం ప్రారంభించారు. పదోతరగతి, ఇంటర్మీడియట్‌కు రూ2-3వేలు, డిగ్రీ పట్టాకు రూ.10వేలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు.కొనేవారు తగ్గడంతో 6 నెలల క్రితం పత్రాల తయారీ నిలిపివేశారు. తిరిగి నెలక్రితం నలుగురు వ్యక్తులకు పదోతరగతి నకిలీ ధ్రువపత్రాలను విక్రయించారు. సమాచారమందుకున్న టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర, ఎస్సైలు నర్సింలు, ఆంజనేయులు, అంబర్‌పేట్ పోలీసులతో కలసి జిరాక్స్ కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. పలు రాష్ట్రాల బోర్డులు, విద్యాసంస్థలకు చెందిన 84 నకిలీ ధ్రువపత్రాలు స్వాధీనం చేసుకున్నారు.

# 15 ఏళ్ల వాహనాలను స్క్రాప్ చేస్తే కొత్త వాహనం కొన్న వారికి లైఫ్ ట్యాక్స్‌లో రిలీఫ్

## రవాణా శాఖ కమిషనర్ ఇలంబత్రి

**హైదరాబాద్, అక్టోబర్ 8, నవభూమి ప్రతినిధి.**వాలంటరీ వెహికిల్ పాలసీ మన సొంత వెహికిల్ 15 సంవత్సరాలు దాటిన తరువాత వాలంటీర్ గా స్క్రాపింగ్ కోసం రిజిస్ట్రేషన్ చెపిస్తే సర్టిఫికెట్ ఇస్తే వచ్చే రెండు సంవత్సరాల్లో కొత్త వాహనాలు సేమ్ వెహికిల్ కొంటే లైఫ్ టాక్స్‌లో ఫీజు తగ్గింపు ఉంటుంది..ఇవన్నీ మోటార్ వాహన చట్టం ప్రకారమే ఉంది..ఇప్పటికే పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారు..అందులో నుండి బెస్ట్ పాలసీ నీ తీసుకున్నాం..పాత బకాయిలు ఉన్నా వాహనం స్క్రాప్ కి తీసుకెళ్తే వన్ టైం సెటిల్మెంట్ చేసేలా అవకాశం ఇవ్వాలని ఉంది..ప్రభుత్వ వాహనాల ప్రకారం సెక్షన్ 52 %ూ% ప్రకారం రెన్యువల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ చేయలేని లేదు..15 సంవత్సరాలు దాటిన ప్రభుత్వ వాహనాలు స్క్రాప్ కి యాక్షన్ ద్వారా పంపించాలి..ప్రభుత్వ వాహనాలు మండిటరి.ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్ ద్వారా వాహనాలు ఆటోమేటిక్ మిషన్ ల ద్వారా చేస్తాయి.. ఎంవి యాక్ట్ లో ఉన్న ప్రకారమే జరుగుతుంది..ప్రభుత్వం 37 టెస్టింగ్ సెంటర్స్ పెట్టుకోవటానికి అనుమతి ఇచ్చింది.జిల్లాలో 33 హైదరాబాద్ నాలుగు అదనంగా పెట్టనున్నాయి..ఒక్కో దానికి 8 కోట్లు అవసరం అవుతాయి.. మొత్తం 296 కోట్లు కేటాయించారు.సారధి వాహాన్ సంవత్సరం లోపు మొత్తం ఇంప్లిపెమెంట్ చేస్తాం..సాఫ్ట్ వెర్ అప్ గ్రెడేశన్ జరుగుతుంది..15 సంవత్సరాలు దాటిన ప్రైవేట్ వాహనాలు స్క్రాపింగ్ పాలసీ లో కచ్చితంగా చేసుకోవాలని లేదు..

వాళ్ల ఇష్టపూర్వకంగా చేసుకోవచ్చుట్రాన్స్ పోర్ట్ వాహనాలకు 8 సంవత్సరాలు లోపు దాటితే ప్రతి సంవత్సరం / త్రైమాసికంలో పన్నుపై 10 శాతం రాయితీ ఇవ్వబడుతుంది..15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్క్రాప్ కి పంపించకుండా రిజిస్ట్రేషన్ మళ్ళీ చేసుకోవాలంటే అదనంగా టాక్స్ కట్టాల్సి ఉంటుంది .

# మధు యాష్కి ఆశీర్వాదం తీసుకున్న గోపాల్ ముదిరాజ్



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి :** మంగళవారము తుమ్మలూరు మాజీ సర్పంచ్ రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్గా రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మరియు చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోపాల్ ముదిరాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్గా ఎన్నికైన శుభ సందర్భంగా టీపీసీసీ కమిటీ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు ఎల్బీనగర్ ఇన్చార్జ్ మధు యాష్కి గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది

# నాయకులు కార్యకర్తల మధ్య కొలన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

## కార్యకర్తలు నాకు కొండంత అండగా: కొలను

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 8:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిజాంపేట అభివృద్ధిప్రదాత పేదలపెన్నిధి తనవారికోసం ఎంతకైన నిలబడి కలబడి కొట్లాడే మంచి మనిషి కొలన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలలో జనజాతరను తలపించే లా పాల్గొన్న అభిమానులు, కార్యకర్తలు పార్టీలకు అతీతంగా నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ లికొలన్ హనుమంత్ రెడ్డి ఎన్ఎంసి కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అభిమానులు పెద్ద ఎత్తున గజమాలలతో పూలదండలతో శాలువాలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డిజె సౌండ్ లతో భాణాసంచాల మోతలతో వివిధ రూపాలలో శుభాకంక్షలు తెలియజేస్తూ వారి యొక్క అభిమానాన్ని చాటుకోవటం జరిగింది.అర్ధరాత్రి నుంచే అభిమానుల కోలాహలం అంబరాన్ని అంటిందనటంలో అతిశయోక్తి లేదు నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని అభయాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసి కొలన్ శ్రీనివాస్ రెడ్డిచే 51కొబ్బరికాయలు కొట్టించి మొక్కు చెల్లించిన ఏలూరి సత్య (నాని), బ్రాహ్మణ సంఘం సభ్యులు వేద ఆశీస్సులు అందించగా మస్లిం పెద్దలతో పాటు ,గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు అందించగా రామచంద్రనాయక్ గిరీష వారి బృందం చే కొలన్ శ్రీనివాసరెడ్డి మీద ప్రత్యేక పాటను రూపొందించి జన్మదినకానుకగా అభిమానుల మధ్య విడుదల చేయడం అందరినీ ఆకర్షించింది.ఉదయం నుంచి పోటెత్తిన అభిమానుల ఆనందకేరింతలతో ప్రతిఒక్కరినీ పేరుపేరునా పలకరించి వారి నుంచి శుభాకాంక్షలను అందుకుని ధన్యవాదాలు తెలియజేయటం జరిగింది..

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి మరోజన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి .ఈ కార్యక్రమంలో ఎన్ .ఎమ్ .సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు .


















# మహదేవ్ పురంలో బతుకమ్మ వేడుకలు

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రత్యేక పూజలు నిర్వహించిన : కొలను హనుమంత్ రెడ్డి






**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 7:(నవభూమి ప్రతినిధి)** గాజులరామారం సర్కిల్ మహదేవపురం కాలనీ, మహాదేవపురం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ పండుగకు ఈరోజు ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై కాలనీ మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని రవి నారాయణ రెడ్డి కాలనీ వాసుల ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొని, ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖిసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు తదితరాలు పాల్గొన్నారు.

# సైబర్ మోసానికి అడ్డుకట్ట

## రూ.21.55 లక్షలను కాపాడిన పోలీసులు

**నారాయణగూడ–నవభూమి:** రెండు వేర్వేరు కేసుల్లో ఇద్దరు బాధితులు పోగొట్టుకున్న రూ.21.55 లక్షలను హైదరాబాద్ సైబర్ పోలీసులు కాపాడారు.

డీసీపీ (సైబర్ క్రైమ్) ధార కవిత వివరాల ప్రకారం.. సీబీఐ, ట్రాయ్ అధికారులమని బెదిరించి మోసం చేసి రూ.8.05 లక్షలు దోచేశారంటూ బాధితుడు సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నువామా సెక్యూరిటీస్‌లో పెట్టుబడులు పెట్టి భారీ లాభాలు ఇప్పిస్తామని నమ్మించి మరో బాధితుడి నుంచి రూ.13.50 లక్షలు దండుకున్నారు. ఏసీపీలు శివమారుతి, చాంద్‌బాషా పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్‌లు మధుసూధన్‌రావు ఎస్.నరేష్ బృందం.. సాంకేతిక ఆధారాలతో బాధితులు పోగొట్టుకున్న డబ్బు ఏ ఖాతాలో జమ అయ్యిందో తెలుసుకుని స్తంభింపజేశారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్











**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 8: ( నవభూమి ప్రతినిధి):** దేవి నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా చింతల్ 128 డివిజన్ పరిధి భగత్ సింగ్ నగర్, కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలోని ఇంద్ర సింగ్ నగర్ లో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి మండపాలను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ సందర్శించి, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ గారిని ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, భగత్ సింగ్ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనాథ్ రావు, బుచ్చిరెడ్డి, వరదరాజు, ప్రేమ్, శ్రీనివాస్ రెడ్డి, అశోక్, నారాయణరెడ్డి, ఇంద్రసింగ్ నగర్ కాలనీ అధ్యక్షులు భూషణం గౌడ్, అప్పారావు, రాజశేఖర్, భాస్కర్, శ్రీనివాసులు, సత్తయ్య, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు

# సచివాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

## హాజరైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ ఉత్సవాలకు మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉద్యోగ సంఘాల నాయకులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ వేడుకలలో సి.ఎస్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి వాణి ప్రసాద్ ఉద్యోగస్తులతో కలసి బతుకమ్మ ఆడారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను సచివాలయ ప్రాంగంణంలో నిర్వహించడం పట్ల సి.ఎస్ ఆనందం వ్యక్త పరిచారు. ఈ బతుకమ్మ ఉత్సవాలలో సచివాలయంలోని ఉన్నతాధికారుల నుండి అన్ని స్థాయిల్లోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులు అంతా ఒక చోట చేరి ఆటపాటలతో సంబరాలు చేశారు. దాండియా, బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ ఉత్సవాలలో సచివాలయ ఉన్నతాధికారులు, ఉద్యోగుల సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.















# కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులకు మాజీ మంత్రి హరీష్ రావు శుభాకాంక్షలు



**హైదరాబాద్, అక్టోబర్ 8, నవభూమి ప్రతినిధి.** కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులకు మాజీ మంత్రి హరీష్ రావు శుభాకాంక్షలు తెలిపారు.

మూడు లక్షల పైగా ర్యాంకులు వచ్చిన తెలంగాణా విద్యార్థులకు కూడా కన్వీనర్ కోటాలో ఎంబిబిఎస్ సీట్లు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

బీసీ-ఏ కేటగిరిలో 3.35 లక్షల ర్యాంకు వచ్చిన విద్యార్థికి, ఎస్సీ కేటగిరీలో 3.11 లక్షల ర్యాంకు వచ్చిన విద్యార్థికి, ఎస్టీ కేటగిరీలో 2.89 లక్షల ర్యాంకు, బీసీ-బి లో 2.27 లక్షలు, బీసీ-సీ లో 3.14 లక్షలు, బీసీ-డి లో 2.13 లక్షలు, బీసీ-ఈ లో 2.24 లక్షల గరిష్ట ర్యాంకులు సాధించిన వారికి ఎంబీబీఎస్ సీట్లు రావడం చరిత్రలో ఇదే మొదటిసారన్నారు.

మారుమూల ప్రాంతాలకు సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని చేరువ చేయడం, తెలంగాణ బిడ్డలు డాక్టర్ కావాలనే కలను స్వరాష్ట్రంలోనే వుండి సుసాధ్యం చేసుకోవాలని కెసిఆర్ జిల్లాకు ఒక మెడికల్ కాలేజి ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

వైద్య విద్యకు తెలంగాణను కేరాఫ్ అడ్రస్ గా చేసిన ఘనత కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీకి దక్కుతుందన్నారు.

కేసిఆర్ పాలనలో గడిచిన పదేళ్ల కాలంలో రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య 5 నుండి 34 కు పెరిగాయని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు కలిపి మొత్తం మెడికల్ కాలేజీల సంఖ్య 20 నుండి 60 కి చేరాయని వెల్లడించారు.

దీంతో తెలంగాణలో ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 2850 నుండి 8315 లకు పెరిగి, ఎంబీబీఎస్ చదవాలనుకునే విద్యార్థులకు అవకాశాలు గణనీయంగా పెరిగాయన్నారు.

వైద్య విద్య కోసం చైనా, ఉక్రెయిన్, రష్యా, ఫిలిప్పీన్స్ వంటి దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో పెరిగిన మెడికల్ సీట్లను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని, తెలంగాణాలో ఉంటూ వైద్య విద్య చదివి దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.

# వడ్రంగుల హక్కుల సాధనలో అన్ని సంఘాలు భాగస్వాములవ్వాలి

## ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు పర్వతం శ్రీనివాసచారి



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి:** ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో టింబర్ డిపోలో, ప్లైవుడ్ షాపుల్లో వడ్రంగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గం కార్యాలయంలో విశ్వబ్రాహ్మణులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప అని ఓ మహానుభావుడు ఏనాడో సెలవిచ్చాడని సమస్య పరిష్కారం కోసం ప్రతి ఒక్క విశ్వబ్రాహ్మణుడు పోరాటం చేయాలని ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు పర్వతం శ్రీనివాసచారి పిలుపునిచ్చారు. పర్వతం శ్రీనివాస్ చారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మను మయ సంఘం అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ వడ్రంగుల హక్కుల సాధన కోసం జరిపే పోరాటంలో అన్ని విశ్వబ్రాహ్మణ సంఘాల సోదరుల తొలి అడుగు ఇక్కడి నుండే మొదలవ్వాలని ఆయన అన్నారు. టింబర్ డిపోల్లో కర్ర కోత మిషన్లు ఏర్పాటు చేసి వడ్రంగుల జీవనోపాధి దెబ్బతీస్తున్నారని, దీంతో పాటుగా, ప్లైవుడ్ షాపుల్లో గుజరాత్ రాజస్థాన్ రాష్ట్రాల నుండి వలస వచ్చిన కార్మికులు పనులు చేస్తూ దశాబ్దాల కాలంగా వడ్రంగి వృత్తిని జీవనోపాధిగా చేసుకుని ఆ వృత్తిని నమ్ముకుని ఉన్న స్థానిక వడ్రంగి సోదరులను ప్లైవుడ్ షాపుల్లో పనులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నామని సుంకోజు అన్నారు. మన సంకల్ప బలం గట్టిదైతే ఎన్ని అవాంతరాలు ఎదురైన దాటి వెళ్ళవచ్చునని అందుకు మీ అందరి సహకారం కావాలని అన్నారు. మనం చేసే ఒక రోజు పోరాటంతో సమస్యకు పరిష్కారం లభించదని, దశలవారీగా పోరాటాలు కొనసాగిస్తూ విజయతీరాలకు చేరాలన్నారు. అనంతరం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నారోజు జగ్జీవన్ చారి మాట్లాడుతూ మార్వాడి గుజరాతీల అసత్య ప్రచారాల తో వడ్రంగుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతోందని, హార్డ్ వేర్ వ్యాపారం చేసుకునే వ్యాపారస్తులు వడ్రంగి వృత్తిలో తలదూర్చి షాపుకు వచ్చే కస్టమర్లకు వడ్రంగులపై చెడుగా ప్రచారం చేసి వారి జీవనోపాధిని దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటవీశాఖ నిబంధనలకు విరుద్ధంగా టింబర్ డిపోల్లో ఏర్పాటు చేసిన కట్టెకోత మిషన్ లను తొలగించి ఎవరి వ్యాపారాలు వారు చేసుకోవాలని అన్నారు. ఇప్పటికైనా మార్వాడీలు దారిలోకి వచ్చి వడ్రంగి కులస్తులకు సహకరించాలని లేనిపక్షంలో ఉలి బాడిషా ఉద్యమానికి తెర లేపుతామని, గుజ రాతి మార్వాడి కి హటావో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మకు బచావో అంటూ నినదించారు. అనంతరం ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు పర్వతం శ్రీనివాస్ చారి మాట్లాడుతూ వడ్రంగి కులవృత్తిని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న విశ్వబ్రాహ్మణులకు న్యాయం జరిగేలా ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని, అందుకు కార్యక్రమానికి విచ్చేసిన విశ్వబ్రాహ్మణ సంఘాల నాయకులు సభ్యులు తమ అమూల్యమైన సలహాలు సూచనలు అందిస్తే పరిగణలోకి తీసుకుంటామని అన్నారు. దీంతో నాయకులు, సభ్యులు భవిష్యత్తు కార్యాచరణకు తీసుకోవలసిన చర్యలను వారి వారి మాటల ద్వారా రాష్ట్ర విశ్వబ్రాహ్మణ పెద్దలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం గౌరవాధ్యక్షులు నాగోజు రామాచారి, ప్రధాన కార్యదర్శి ఆందోజు శ్రీనివాస చారి, కోశాధికారి పోలోజు రమేష్ చారి, ప్రచార కార్యదర్శి దార్ల శ్రీనివాసచారి, మహిళా సమాఖ్య నాయకురాలు పర్వతం వాణి, పోలోజు జగదీశ్వరి, నాయకులు అందోజు దయానంద చారి, ముకురోజు పరిపూర్ణాచారి, సాల్వా చారి, వెలకుర్తి చంద్రశేఖర్ చారి, చెన్నోజు రవిశంకర్ చారి, బొల్లోజు శ్రీనివాస చారి, రాపల్లి కృష్ణమాచారి, పలు డివిజన్ల అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారులు, సభ్యులు పాల్గొన్నారు.